RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 140 గురువారం, సెప్టెంబర్ 18 2025, పేజీలు - 8 వెల : 3/-




# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

**పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం**

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం**



హైదరాబాద్ సెప్టెంబర్ 17:పజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు



# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి


## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

**ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**

**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ**

భోపాల్, సెప్టెంబర్ 17 :నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహి స్తున్నాం అని మోదీ అన్నారు.

మిగతాది 2లో...



# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**

**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**

హైదరాబాద్ సెప్టెంబర్ 17: తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు.

మిగతా 2లో...



# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

**'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం**

**పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న**

**అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

**ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం**

2లో.





# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

## తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం**

**నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం**

హైదరాబాద్ సెప్టెంబర్ 17:నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం.

మిగతాది 2లో...

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక**

**యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**



లండన్,సెప్టెంబర్17: స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు.

మిగతా2లో...



# తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోంది: కవిత

హైదరాబాద్ సెప్టెంబర్ 17: తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. తెలంగా ణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఎంఎల్‌సి కవిత ఆవిష్కరించారు.కవిత మీడియాతో మాట్లాడారు.17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శిం చారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో విమోచన దినోత్స వాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు.

# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు.




మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి ముఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..



(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపుని చ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళు లర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలు పెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాల్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

**'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం**

**పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న**

**అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

**ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం**

హైదరాబాద్ సెప్టెంబర్ 17:తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చి నట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేం దుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమిం చారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తు న్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్య ప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవ ల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

**గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పడే ఎందుకు**

**పేదలకు వైద్యం ఆపడం సరికాదు**

**ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన**

/హైదరాబాద్ సెప్టెంబర్ 17:రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యా రోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందు కు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవ డంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంత రాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.10 0 కోట్లు- విడు దల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినం దున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం: రేవంత్

/హైదరాబాద్ సెప్టెంబర్ 17: విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల

# విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**- ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, దోమడుగులో విశ్వకర్మ జయంతి వేడుకలు మరియు యజ్ఞ హెూమాలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై, విశ్వకర్మ సమాజ అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. గోవర్ధన్ రెడ్డి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో



ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మం, అభి శెట్టి రాజశేఖర్, వెంకటేష్, కే రవీంద్ర చారి, ఆంజనేయులు చారి, లక్ష్మణ్ చారి, దామోదర్ చారి సత్యనారాయణ చారి, బ్రహ్మచారి, శంకర్ చారి,భాస్కర్



చారి, పద్మాచారి, బాల చారి, రామచందర్ చారి, వెంకటేష్ చారి, నగేష్ చారి,మల్లేష్ చారి,రమేష్ చారి, యాదాకిషన్, గ్రామ పెద్దలు, విశ్వకర్మ సంఘ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు .

# సీఎం రిలీఫ్ ఫండ్ అందచేసిన నీలం మధు ముదిరాజ్

**నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా:**

**బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాత మహేందర్ రెడ్డి,**



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అందచేశారు. బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ 6వ వార్డులోని రెడ్డి లక్ష్మణ్ రావు (60,000), విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం మున్సిపాలిటీలో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని అన్నారం మున్సిపాలిటీ పరిధిలో గల ప్రకృతి నివాస్ రిసార్ట్ విశాల్ ప్రాజెక్టులో భారత ప్రధాని శ్రీ. నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తదానంతరంకార్యక్రమాన్ని గుమ్మడిదల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ మరియు మహిళా మోర్చా అధ్యక్షురాలు సార సృజనలక్ష్మి ఆధ్వర్యంలో అన్నారం,గుమ్మడిదల ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల అన్నారంలో పాఠశాల పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథిగా సికింద్రాబాద్ పట్టణ ప్రభోధన్, ఆర్ఎస్ఎస్ వక్త గోవర్ధన్ రెడ్డి మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అన్నారం మున్సిపల్ మాజీ పంచాయతీ సభ్యులు నీనాగో స్వామి, మండల ప్రధాన కార్యదర్శి



రాజు, మండల సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు బజరంగ్దళ్ మండల అధ్యక్షులు పంకజ్రొక్కడే, బీజేఎ ైఎం యువమోర్చా మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, మాజీ మండ ల అధ్యక్షులు యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి, బిచ్చగారి రామ్ రెడ్డి, మండల పదాధికారుల సెక్రటరీ ముత్యాల గౌడ్,



కోశాధికారి రాజశేఖర్, ఉపాధ్యక్షులు సంజీవ,నల్లవల్లి శేఖర్, మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ్,భూత్ అధ్యక్షులు తాళ్ల నరసింహ, దర్గా స్వామి, శివరాత్రి రాజు రాయి రాజశేఖర్ రెడ్డి, ప్రకృతి నివాస్ సీనియర్ సిటిజన్స్ అన్నారం భూత్ సభ్యురాలు అనిత కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఇప్పటికీ రైతు రుణమాఫీ చెయ్యకపోవడం బాధాకరం

**- తెలంగాణలో సగానికిపైగా రైతులకు రుణమాఫీ కాలేదు.**

**- దొడ్ల వెంకట్ తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**

సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్: ఈ సందర్భంగా స్థానిక పట్టణ కార్యాలయంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ......కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రెండులక్షల లోపు రుణమాఫీ అన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు రాష్ట్రంలో ఐదు లక్షల మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదనీ ఆయన అన్నారు. రాబోయే శాసన సభ సమావేశాల్లో ప్రతిపక్షా పార్టీలు బిఆర్ఎస్,బీజేపీలు రైతు రుణమాఫీ గురించి మాట్లాడాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తామన్న రుణమాఫీ వెంటనే చేసి రైతులందరికీ సరిపడా ఎరువులు అందజేయాలని రైతుపక్షాన ఆలోచన చెయ్యాలని ఆయన అన్నారు.



# తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ : జెండా, ఎజెండా ఇదే.

**బీఫాం లు అడుక్కునే పరిస్థితి ముగిసింది:**

హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ రాజకీయాల్లోకి మరో పార్టీ పుట్టుకొచ్చింది. బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం కోసం కొత్త పార్టీని స్థాపిస్తానని ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్..బుధవారం (2025, సెప్టెంబర్ 17) హైదరాబాద్ తాజ్ కృష్ణ హెూటల్ లో పార్టీని ప్రకటించారు. పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ ల గా ప్రకటించిన మల్లన్న.. పార్టీ విధివిధానాలు, లక్ష్యాలు ప్రకటించారు.బీసీల ఆత్మగౌరవమే ప్రధాన ఎజెండాగా ఈ పార్టీని స్థాపిస్తున్నట్లు మల్లన్న స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొస్తున్నారు. బీసీల ఆత్మగౌరవ జెండా రేపటి నుంచి రెపరెపలాడబోతోందని ఈ సందర్భంగా మల్లన్న అన్నారుపార్టీ జెండా.. అజెండా:పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగులో తీసుకొచ్చారు. జెండా మధ్యలో పడికిలి బిగించిన చేయితో పాటు.. కార్మిక చక్రం, వరి కంకులతో జెండా రూపొందించారు. జెండా పై భాగంలో ఆత్మ గౌరవం, అధికారం, వాటా నినాదాలను పేర్కొన్నారు. అదే విధంగా పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేర్కొన్నారు. బీసీ మేధావి నారా గోని చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆకుపచ్చ రంగు అంటే రైతులు.. ఎర్ర రంగు అంటే పోరాటం అని ఈ సందర్భంగా ప్రకటించారు మల్లన్న. డిజైనర్ రాజేశం పార్టీ



జెండాను రూపొందించినట్లు తెలిపారు.తాజ్ కృష్ణ హెూటల్ లో జరిగిన పార్టీ ఆవిష్కార సభకు బీసీలు, వివిధ కుల సంఘాల నేతలు తరలి వచ్చారు. బీసీల రాజ్యాధికారం కోసం కలిసి రావాలని ఈ సందర్భంగా తీన్మా( మల్లన్న పిలుపునిచ్చారు. తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీల రాజ్యాధికారం కోసం.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఈ పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్సీ మల్లన్న.బీఫాం లు అడుక్కునే పరిస్థితి ముగిసింది:తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఫాం లు అడుక్కునే పరిస్థితి ఈ రోజు నుంచి ముగిసిందని పార్టీ ఆవిష్కరణ సందర్భంగా మల్లన్న అన్నారు. సెప్టెంబర్ 17 కు ఎంతో గొప్ప చరిత్ర ఉందని.. పెరియార్ జయంతి, విశ్వ కర్మ జయంతి అయిన రోజున బీసీల తలరాత మరే రోజుగా పార్టీ ప్రకటిస్తున్నట్లు చెప్పారు. పార్టీ ప్రకటన అంటే బీసీ మేధావులని పిలిచి ప్రోగ్రాం నడపాలని కోరినట్లు




తెలిపారు. బీసీలకు రాజకీయ పార్టీ అవసరం అని మేధావులు, బీసీల డిమాండ్ ఎప్పట్నుంచో ఉందని అన్నారు.పార్టీ అంటే పాన్ డబ్బా కాదు అని విమర్శించారని.. కానీ బీసీల హక్కులు, రాజ్యాధికారం కోసం పార్టీ పెడుతున్నానని ఈ సందర్భంగా మల్లన్న అన్నారు. ఎమ్మెల్సీ గా గెలిచిన తరువాత ఏమీ చేయలేదని చెప్పండి.. రాజీనామా చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. బీసీల కోసం పోరాడుతున్నానని అంటేనే ఎమ్మెల్సీ గా ఉంటానని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. అసెంబ్లీ మెట్లు ఎక్కని కులాలను అసెంబ్లీ లో కూర్చునేల చేస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు మల్లన్న.వెబ్ సైట్ ఆవిష్కరణ చేసిన సభకు వచ్చిన సాధారణ వ్యక్తి యాదగిరి ముదిరాజ్ అని మల్లన్న అన్నారు. పార్టీ అధికార ప్రతినిధి గా నియామకం చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో తొలిసారిగా %ూ×% ని పార్టీ అధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్లు తెలిపారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా

**- మాజీ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్..**





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కారణజన్ముడు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా అపోలో హాస్పిటల్ సౌజన్యంతో ఫ్రీ హెల్త్ క్యాంపు ను నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది.రామకృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్ 14వ వార్డులో ఏర్పాటు చేసినా ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉచితంగా సేవలు అందించడానికి ముందుకొచ్చిన డాక్టర్ల బృందాన్ని అభినందించారు. జనరల్ ఫిజీషియన్, కంటి, దంత , క్యాన్సర్, ఇతర పరీక్షలు వాటిపై ఉచితంగా అందిస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ పరిధిలో మరికొన్ని ప్రాంతాలలో కూడా ఇలాంటి హెల్త్ క్యాంపు లు పెట్టిస్తాను అని చెప్పారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, మరియు 14వ వార్డులోని కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శంకరపల్లి లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు.





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్బీ శంకరపల్లి పట్టణంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు బుధవారం బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి,తొండ రవి చారిటబుల్ ట్రస్ట్ (చైర్మన్, వ్యవస్థాపకలు) తొండ రవి మాట్లాడుతూ. నరేంద్ర మోదీ నీ ఈ దేశ ప్రజలు తమ నెత్తిన పెట్టుకుంటున్నారు అంటే, ఆయనను తమ వాడిగా వారు భావించారని అర్థం అన్నారు. ప్రధాని అభిమానించే సైద్ధాంతిక భావజాలాన్ని అంగీకరించారనీ అర్థం అన్నారు. నరేంద్ర మోదీ ఈ దేశంలో గత కొన్నిదశాబ్దాలుగా పెరుగుతున్న అవినీతి, కుంభకోణాలు, దుర్వినియోగ రాజకీయాలను, తమను పట్టి పీడిస్తున్న నిరుద్యోగం, అధికధరలు, ఆకలి, అక్షరాస్యతలేమి వంటి సమస్యలకు తమకో విముక్తి కలిగిస్తారని ప్రజలు విశ్వసించారని అర్థం అన్నారు. ఒక ముక్కలో చెప్పాలంటే, ఇన్ని రోజులుగా ఇబ్బందిపడుతున్న ప్రజలకు నరేంద్ర మోదీ పాలన ఒక ప్రత్యామ్నాయంగా కనిపించిందని అర్థం అన్నారు. నరేంద్ర మోదీ ఏది చేసిన ప్రజలకు కొత్తగా కనిపించింది అన్నారు. ఒక విశ్వాసం, నవీనతను ప్రజలు కోరుకుంటున్నందువల్లే ఇవాళ ప్రజలకు నరేంద్ర మోదీ ఆరాధ్య దైవం అయ్యారని తెలిపారు. భారతదేశం నా మాతృభూమి, నా కన్న తల్లి, అఖండ భారత్ నా లక్ష్యంగా అందుకు నిర్విరామంగా కృషి చేస్తు 18 గంటలు పని చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి నాయకుడి జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా వందనం చేసి, నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి, సుమారు 500 మంది పేద ప్రజలకు పండ్లు, బ్రెడ్ల వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు మిరియాల కాశీనాథ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు , ఏనుగు నర్సింహ రెడ్డి, చేవెళ్ళ జయరాం రెడ్డి, కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నారేగూడెం నర్సింహ రెడ్డి, సీనియర్ నాయకులు, నరేశ్ కుమార్, కుమార్, అమరేందర్ రెడ్డి, ప్రవీణ్, హరీష్ చారి,భవాని, నందు, ఎర్రోళ్ల రాజ్ కుమార్, బోరంపేట ఆనంద్,శంకర్ గౌడ్, బద్దం రామ్ రెడ్డి , జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గుండ్ర మధు మోహన్ రెడ్డి, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ

**- ఎన్.శంకర్,మండల విద్యాధికారి**





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో బుధవార రోజున ప్రాథమిక పాఠశాల మాలపహాడ్ లో విద్యార్థులకు ఎం.రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోపరుచుకొని విద్యార్థులు కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యురాలు సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు.మన సదాశివపేట మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మహేష్, ఉపాధ్యాయులువిజయరావుష్, అక్బర్, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు కార్యక్రమంలోపాల్గొన్నారు

# హనుమాన్ విఠలేశ్వర ఆలయంలో శంకర్‌పల్లి బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు.



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్‌బీ**బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు పట్టణ పరిధిలోని హనుమాన్ విట్టలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మోదీ నాయకత్వంలో దేశం ఇంకా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరుకున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ చేకూర్త కృష్ణారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షుడు , నాయకులు కాశీనాథ్, వీరప్ప, పండిత్ రావు గౌడ్, ప్రవీణ్, వెంకటేష్, రాజేష్ గౌడ్ ఉన్నారు.

# తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**- నెన్నెల సమ్మయ్య, సిపిఐ చెన్నూరు మండల కార్యదర్శి**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17. (వాస్తవ తెలంగాణ న్యూస్) :** తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి చాటి చెప్పాలని సిపిఐ చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య అన్నారు. బుధవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో ఎర్ర జెండాను కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబులకు వ్యతిరేకంగా జమీందారు జాగిరిదారులు దేశముద్ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిందని, ఈ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య మరణించగా తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మోహినుద్దీన్ ల నాయకత్వంలో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచి పెట్టిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని, ఈ పోరాటంలో నాలుగు వేల ఐదు వందల మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేయగా ఈ పోరాట స్ఫూర్తితోనే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనం చేశారని సమ్మయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బడికెల మధునయ్య, నాయకు ం సుంకరి చందు, శంకర్, నారాయణ, అట్టెం వెంకటస్వామి, ఉల్లెందుల కృష్ణ పాల్గొన్నారు.

# మేడ్చల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ ఆవరణలో చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల అన్ని వర్గాల వారు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌడే మహేష్, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. వివేకానంద చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాసరెడ్డి, రమేష్, చాపరాజు, రేగురాజు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు తీవ్రంగా పంట నష్టం - దిక్కుతోచని పరిస్థిలో రైతాంగం

**- పంట నష్టం జరిగిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**



**అందోల్,వాస్తవ తెలంగాణ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలో అధిక వర్షాలకు రైతులు వేసిన పంటలన్నీ చాలా ఎకరాల్లో నీట మునిగి తీవ్రంగా పంట నష్టం జరిగిందని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మునిపల్లి మండల పర్యటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కుంభవృష్టిగా వర్షాలు కురియడంతో రైతులు పండించే వరి,సొయా,మినుము, పత్తి పంటలు వేల ఎకరాలు నీట మునిగి పోయాయాని తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడి అంతా నీటిపాలైందని అన్నారు. రైతులకు చాలా నష్టం వచ్చింది వెంటనే ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి, నష్టం జరిగిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేవిదంగా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.వచ్చే సీజన్ కు రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని ప్రభుత్వంని విన్నవించారు.రైతులకు ఏ ఇబ్బంది కలిగించిన వారి పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు.వారి వెంట మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పటాన్చెరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**



బుధవారం సాయంత్రం పటాన్ చెరు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ట్రాఫిక్ ఎన్రోల్మెంట్ చేపట్టాలని ఆదేశించారు

# తారా కళాశాలలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవం గా జరుపుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జోష్ణ, డాక్టర్ వాణి, డాక్టర్ మల్లిక, వంటి వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడిన తర్వాత నిజాం పరిపాలన అలాగే కొనసాగిందని, నిజాం పాలనలో కాసిం రజ్వి ఆధ్వర్యంలోని ప్రైవేటు సైన్యం తెలంగాణ ప్రజలపై హింసకు పాల్పడడం పట్ల, కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆనాటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13, 1948న జనరల్ మేజర్ చౌదరి ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్య జరపడం వల్ల హైదరాబాద్ సంస్థానము భారత సమాఖ్యలో సెప్టెంబర్ 17, 1948న విలీనమైంది. ఆనాటి నుండి భారత దేశ సమైక్యలో హైదరాబాద్ సంస్థానము హైదరాబాదు రాష్ట్రము పేరుతో కలిసి పోవడం వల్ల ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ప్రస్తుతం ఈ దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవం గా కళాశాలలో జరుపుకోవడం జరిగిందని తెలిపినారు.అనంతరం కళాశాలలో నిర్వహించిన వకృత్వ మరియు వ్యాసరచన పోటీలలో బహుమతి పొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జన్వాడ నల్ల లా బావి పునర్నిర్మాణ పనులు చేపడుతున్న గ్రామస్తులు.






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

నార్సింగి మున్సిపాలిటీలోని జనవాడలో నల్లాల బావి నిర్మాణం పనులు చేపడుతున్నట్లు ఆ గ్రామ యువకులు పోతురాజు సురేష్, కాట్నే జైపాల్, కుమ్మరి శీను, వడ్ల నాగరాజు, మోతుకుపల్లి అశోక్, తలారి చంద్రశేఖర్ లు తెలిపారు. మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మానవ కప్పిదం వల్ల కూలిన 100 సంవత్సరాల పురాతన బావిని అందరూ కలిసి పునర్నిర్మాణం జరపాలని దృడ సంకల్పంతో యువకులు, స్థానికల సమక్షంలో పనులు ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఆ బావి లోని నీటిని గత వారం రోజులుగా తోడేశారు. దీంతో అక్కడ కొన్నిచోట్ల నీటి ఊటలు కనిపించడంతో అందరూ తప్పకుండా ఈ బావిని కాపాడాలని అందుకు ఆర్థికంగా సహకరించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ బావిని నిర్మించడం వల్ల చరిత్రలో జన్వాడ ప్రజల పేరు లిఖించబడుతుందని తెలిపారు. ఇలాంటి బావిని పునరుద్ధరించుకోవాలన్నా సంకల్పాన్ని కలిగిన వ్యక్తులకి గ్రామస్తులు రుణపడి ఉంటారని అన్నారు. ఇదే విషయమై గతంలో నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కి విన్నవించిన ఎలాంటి స్పందన లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందని కొందరు అభిప్రాయపడ్డారు. ఏదేమైనా బావి పునర్నిర్మాణం జన్వాడకు, భవిష్యత్తు తరాలకు ఒక దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల కిషోర్, మెడికల్ శ్రీను, జాఫర్ ,డాక్టర్ పాండు, కుమ్మరి సురేష్, మోతుకుపల్లి శ్రీను గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం






**చౌటకూర్ //వాస్తవ తెలంగాణ,, న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 17**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పుల్కల్ మండలంలో బుధవారం అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు జరుపుకున్నారు. పుల్కల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆనందమేరీ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విశ్వజన్, సింగూరు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆగమయ్యలు జాతీయ జెండాను అవిష్కరించారు. దీంతో పాటుగా చౌటకూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అనుదీప్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపిడివో శంకర్, పశు వైద్య శాలలో డాక్టర్ విశాల్, జడ్పీహెచ్ఎస్ వద్ద హెచ్ఎం అనురాధ ఉపాధ్యాయులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనుదీప్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే ఉన్నదన్నారు. నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై అప్పటి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబరు 17న సాయంత్రం 5 గంటలకు రేడియోలో ఉపన్యసిస్తూ హైదరాబాద్ సంస్థానం, భారత యూనియన్ గవర్నమెంట్ లో పీలినం చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ రోజును మనమంతా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ, ప్రతీ ఊరు, వాడ ప్రతీ ఇంటికి ప్రభుత్వ సేవలు. చేరవేయడమే ప్రజాపాలన ప్రధాన ధ్యేయమన్నారు ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత చుని, ప్రజా సంక్షేమానికి ప్రవేశపెట్టారని అన్నారు. ఈ ప్రజాపాలన దినోత్సవం ప్రజల కోసం సేవాభావం, సమానతం. న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు, వివిద శాఖల అధికారులు, సిబ్బంది. య వకులు పాల్గొన్నారు

# మేడ్చల్ పెద్ద చెరువులో శ్రేయస్ అక్రమ విల్లాలపై చర్యలు తీసుకోండి ఆకుల సతీష్ నల్ల జై శంకర్ గౌడ్









**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**

మేడ్చల్ గ్రామంలో సర్వే నంబర్లు 879, 881 పరిధిలోని పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్/బఫర్ జోన్‌లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటికి హెచ్ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు పొందడమే కాకుండా, చెరువులోనే నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారని మేము గత నెలలోనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాం. కానీ చర్యలు తీసుకోకపోవడంతో, సోమవారం అదనపు కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసాం. ఈ రోజు మేడ్చల్ మున్సిఎల్ మేనేజర్‌కు పూర్తి ఆధారాలతో పిర్యాదు అందజేశాం.ఈ సందర్భంగా ఆకుల సతీష్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ %-%శ్రేయస్ లైఫ్ స్పేసెస్ కన్స్ట్రక్షన్ కంపెనీ, మేడ్చల్ గ్రామంలో పెద్ద చెరువుకు ఆనుకొని సర్వే నంబర్లు 879, 881లో 24.31 ఎకరాల్లో (విల్లాల నిర్మాణానికి అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. చెరువు ఎఫ్‌టిఎల్/బఫర్ జోన్‌లో నిర్మాణాలకు మాన్యువల్ అనుమతులు హెచ్ఎండిఏ ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారులు కూడా చెరువు పరిధిలో విల్లాల నిర్మాణానికి ఎన్వోసీ ఇవ్వడానికి కారణం, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు దాదాపు ?100 కోట్ల పైచిలుకు పెట్టుబడులు పెట్టడమేనని ఆరోపించారు.ఇప్పటికే చెరువులో 30 వరకు విల్లాలు అక్రమంగా నిర్మించబడుతున్నా, ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఎమ్మెల్యేల సహకారమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే బి ఆర్ ఎస్ 2 ఎమ్మెల్యేల అక్రమ పెట్టుబడులపై దర్యాప్తు జరిపి, మేడ్చల్ పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్/బఫర్ జోన్‌లో మాన్యువల్ అనుమతులు ఇచ్చిన వ్యవహారంపై రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండిఏ అధికారులపై విజిలెన్స్ విచారణ జరపాలని, అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రేయస్ లైఫ్ స్పేసెస్ కన్స్ట్రక్షన్ కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు చేసి, చెరువును పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పి.బి. శ్రీనివాస్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి.

**-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్.**



**నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో ఉన్న స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లల అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లోని ప్రజావానిలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21,22 వెనుక ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274 లో పత్రాలతో పర్మిషన్ను తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారు. అని అన్నారు. నిజాంపేట్లో ప్రైవేట్ స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారింది అని అన్నారు. బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్ కి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్ కి మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ కి టౌన్ ప్లానింగ్ సరిత కి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. అని అన్నారు. ఈ కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు. కాబట్టి వెంటనే అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దాస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు



**అమరావతి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి.సమావేశాల నిర్వహణపై సమీక్షఅసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ , డీజీపీతో పాటు ఇతర కీలక అధికారులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రతపై చర్చించారు. ప్రశ్నోత్తరాలతో ప్రారంభంఉభయ సభలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేస్తారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బిజినెస్ అడ్వైజరీ కమిటీ – %దీూజ%) సమావేశమవుతుంది. ఈ సమావేశంలో వర్షాకాల సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలన్న దానిపై నిర్ణయం తీసుకోనున్నారు.

## అమరావతిలోతెలుగు అధ్యయన కేంద్రం



**అమరావతి:** 'భాష, జాతిపై అభిమానం ఉన్న వ్యక్తి ఎన్టీఆర్. ఆయన స్మారకార్థం అమరావతిలో తెలుగు అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మైసూర్‌లో ఉన్న తెలుగు అధ్యయన కేంద్రాన్ని తాత్కాలికంగా నెల్లూరులోని స్వర్ణభారత్ ట్రస్టులో ఏర్పాటు చేశారని, వెంకయ్యనాయుడు అనుమతిస్తే దాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తామని అన్నారు. 1984 ఆగస్టు సంక్షోభానికి అక్షరరూపం ఇస్తూ రూపొందించిన 'సజీవ చరిత్ర–1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం' పుస్తకావిష్కరణ కృష్ణా జిల్లా పోరంకిలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'సరిగ్గా 41 ఏళ్ల కిందట జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటే ప్రజాబలం ఎంత గొప్పదో అర్థమవుతుంది. దేశ రాజకీయాల్లో 1983 ఓ సంచలనమైతే 1984 ఆగస్టు సంక్షోభం... ప్రజాస్వామ్యంలో వర్తమానానికి.. భవిష్యత్తుకు ఓ సందేశంగా నిలిచిపోతుంది. అధికారంలోకి వచ్చిన నెలల్లోనే 1984 ఆగస్టులో నాటి కాంగ్రెస్ చేసిన కుట్రలతో ఎన్టీఆర్ పదవి కోల్పోవాల్సి వచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 1984 వరకు 37 సంవత్సరాల్లో కాంగ్రెస్ 26 ప్రభుత్వాలను పడగొడితే ఒక్కరూ తిరిగి గద్దెనెక్కిన దాఖలాలు లేవు. ఎన్టీఆర్ ఒక్కరే ప్రజా పోరాటంతో మళ్లీ గద్దెనెక్కారు. ఆ సమయంలో ఎన్టీఆర్ వైపు ఉన్న 161 మంది ఎమ్మెల్యేలను రక్షించుకోవడం చాలాకీలకంగా మారింది. ఆనాడు కర్ణాటకలోని రామకృష్ణహెగ్డే ప్రభుత్వం అండగా నిలిచింది. నాడు ప్రతిపక్ష పార్టీలన్నీ ఎన్టీఆర్‌కు మద్దతుగా నిలిచాయి. దీంతో 1984 సెప్టెంబరు 16న ఎన్టీఆర్ గద్దెనెక్కారు' అని వివరించారు.భారతరత్న వచ్చి తీరుతుందిఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చే వరకు పోరాడుతానని, అతి త్వరలోనే భారతరత్న రావడం ఖాయమని సీఎం చంద్రబాబు చెప్పారు. "దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆర్. 'ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం' అని చెప్పిన ఏకైక రాజకీయ నాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రారంభించిన ఎన్నో సంక్షేమ పథకాలను, సంస్కరణలను నేడు దేశమంతా అమలు చేస్తోంది. నాడు ఎన్టీఆర్ మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్ పెడితే ఈరోజు మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ నాడు ఎన్టీఆర్ ఏకతాటిపైకి తీసుకువచ్చారు" అని చంద్రబాబు అన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఏపీ సీఎం చంద్రబాబుకు టీటీడీ చైర్మన్ ఆహ్వానం



**తిరుమల :** ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు , ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యురాలు జానకి దేవి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఆహ్వానించారు.ఈ మేరకు బుధవారం వెలగపూడిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలను అందించి వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చైర్మన్, ఈవో వివరించార

## అలిపిరి పాదాల వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహం



**తిరుమల :** టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డికి అలిపిరి పోలీసులు నోటీసులు జారీ చేశారు. తిరుపతిలోని అలిపిరి సమీపంలో శ్రీమహావిష్ణువు విగ్రహం నిర్లక్ష్యానికి గురైందంటూ భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల తెలిపారు. ఈ నేపథ్యంలో టీటీడీపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయనపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చే శారు. ఈ మేరకు తిరుపతి డీఎస్పీ కార్యాలయానికి విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు.పోలీసుల నోటీసులపై భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. కొద్దిరోజుల పాటు తాను బిజీగా ఉంటానని.. వెంటనే విచారణకు హాజరుకాలేనని వివరించారు. అయితే వీలు చూసుకుని రావాలని భూమనకు ఎస్సై అజిత సూచించారు. వచ్చే మంగలవారం అంటే.. సెప్టెంబర్ 23వ తేదీన తాను విచారణకు హాజరవుతానని పోలీసులకు భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# వాళ్ల గురించి బూతులొస్తున్నాయ్ నిర్మల ఘాటు వ్యాఖ్యలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17:** విశాఖ వీ కన్వెన్షన్‌లో నిర్వహించిన నెక్స్ట్ జెన్ జీఎస్టీ 2.0 అవుట్ రీచ్ ప్రోగ్రామ్‌లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... యూపీఏ ప్రభుత్వం హయాంలో భిన్నమైన ట్యాక్సులుండేవని వాటిని సరిదిద్దలేదని విమర్శించారు. టాక్స్‌లు కొన్ని సెక్షన్‌లకు మాత్రమే వర్తిస్తే జీఎస్టీ 140 కోట్ల ప్రజల మీద ప్రభావం చూపించేదన్నారు. జీఎస్టీ 2.0 అమలులోకి రాక ముందే ఆటో మొబైల్ ఇండస్ట్రీ ఆఫర్లు ప్రకటించడం కనిపిస్తోందన్నారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పనిచేస్తుందని కేంద్రమంత్రి వెల్లడిం చారు.విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. 12 % స్లాబ్‌లో ఉన్న 99% వస్తువులు 5% స్లాబ్‌లోకి వచ్చేస్తున్నాయన్నారు. జీఎస్టీ రాకముందు 17 రకాల పన్నులు, 8 రకాల సెజ్‌లు ఉండేవన్నారు. 2017లో 65 లక్షల మంది ట్యాక్స్ పేయర్స్ ఉండగా ప్రస్తుతం 1.51 కోట్ల మంది జీఎస్టీ పరిధిలోకి వచ్చారని చెప్పారు. న్యూ జెన్ ట్యాక్స్‌లో స్లాబ్స్ తగ్గించడం వల్ల రూ.2 లక్షల కోట్ల వరకు ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. డెయిరీ ప్రొడెక్ట్స్‌పై 5% నుంచి 0కి చేశామన్నారు. నిత్యావసరాల్లో 99% వస్తువులు 5% పరిధిలోకి వస్తున్నాయని అన్నారు.మధ్యతరగతి ప్రజలకు కొత్త పన్ను విధానం చాలా ఊరటనిస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు. 5 పాలసీలు విధించుకున్నామని..




మధ్యతరగతి నిత్యావసరాలు, గృహో పకరణాలు, రైతులు, ఎంఎస్‌ఎంఈలు, దేశానికి ఉపయోగమైన సెక్టార్లని దృష్టిలో పెట్టుకొని స్లాబుల్లో మార్పులు తీసుకొచ్చామని వివరించారు. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని ప్రతిపక్షాలు ఆక్షేపి స్తున్నా.. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా సరళీకృతం చేశామని స్పష్టం చేశారు. 45 రోజుల్లోపు బిల్లులు చెల్లింపుల కోసం అన్ని విభాగాలను ఆదేశిస్తూనే ఉన్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు జీఎస్టీ మినహాయింపులు ఇవ్వమని పార్లమెంట్‌లో అడగగలను కానీ.. ప్రజలకు అవసరమైన వ్యవహారాలపైనే దృష్టి సారించామన్నారు. ఎంఎస్‌ఎంఈలకు రావాల్సిన రీఫండ్ అమౌంట్ 90% వెంటనే వచ్చేస్తుందని.. 90% ఇంపోర్టెడ్ డ్యూటీ ఫండ్‌ను సరళీకృతం చేశామని తెలిపారు. 144 వందేభారత్‌లు, 60% శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపు, సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని చెప్పుకొచ్చారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలన్నారు. డీబీటీ ద్వారా రూ.3 లక్షల కోట్లు బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశామన్నారు.జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుం డటం హాస్యాస్పదమని తెలిపారు. పదేళ్లు జీఎస్టీ తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయంటూ వ్యాఖ్యలు చేశారు. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉందన్నారు. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30% ఉంటే ఇప్పుడు 18% శాతానికి వచ్చిందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# భూమనకు పోలీసులు నోటీసులు జారీ

**తిరుపతి, సెప్టెంబర్ 17:** తిరుపతిలోని అలిపిరి సమీపంలో ఒక విగ్రహం నిర్లక్ష్యానికి గురైందంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యల కారణంగా ఆయనపై కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో భూమన కరుణాకర్ రెడ్డికి బుధవారం అలిపిరి పోలీసులు 41 ఏ నోటీసులు జారీ చేశారు. గురువారం తిరుపతి డీఎస్పీ కార్యాలయానికి హాజరు కావాలంటూ జారీ చేసిన నోటీసుల్లో భూమనకు స్పష్టం చేశారు. అయితే కొద్ది రోజుల పాటు తాను బిజీగా ఉంటానని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన స్పష్టం చేశారు. వీలు చూసుకుని రావాలంటూ భూమనకు ఎస్ఐ అజిత సూచించారు. వచ్చే మంగళవారం అంటే.. సెప్టెంబర్ 23వ తేదీన తాను ఈ విచారణకు హాజరవుతానని పోలీసులకు భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తుంది.తిరుపతిలోని అలిపిరి సమీపంలోని ఒక విగ్రహం నిర్లక్ష్యానికి గురైందంటూ ఆయన ఇటీవల తీవ్ర విమర్శలు



చేశారు. భూమన వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై డిప్యూటీ ఈవో గోవిందరాజు అలిపిరి పోలీసులను ఆశ్రయించారు. దీంతో భూమన కరుణాకర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో ఆయనకు అలిపిరి పోలీసులు నోటీసులు జారీ చేశారు.మరోవైపు టీటీడీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సందర్భంగా ఈ అంశంపై చర్చ జరిగింది. టీటీడీపై దుష్ప్రచారానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు

# మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించండి. కోర్టులో సిట్ పిటిషన్

**అమరావతి, సెప్టెంబర్ 17:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే.మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశాంత్రి అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా



ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు.అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

# ఘోర రోడ్డు ప్రమాదం ఏడుగురు మృతి

**నెల్లూరు, సెప్టెంబర్ 17:** సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు తెలుస్తోందిసమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేరమ్మ(42), శేషం బాలవెంగయ్య(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. ఈ ప్రమాదంపై




పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రమాదంపై మంత్రుల సంతాపంనెల్లూరు జిల్లా సంఘం మండలం పెరమన వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. రహదారులపై నియమాల అమలు తప్పనిసరి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు– భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ – కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు

# బీసీ స్టడీ సర్కిళ్ల బలోపేతం చేస్తాం

**అమరావతి, సెప్టెంబర్ 17:** బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 1674 మందికి బీసీ స్టడీ సర్కిళ్లలో ఆఫ్ లైన్‌లో, 4770 మందికి ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొత్తం 6470 మందికి బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. డీఎస్సీలో 246 మంది అభ్యర్థులు డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఎంపికయ్యారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, ఆర్ఆర్బీకి ఉచిత కోచింగ్ ఇచ్చామని చెప్పారు.భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈనెల 20న బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు అవార్డు తీసుకోబోతున్నారన్నారు. జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు.వాటిపై చర్చకు సిద్ధం'నా పేరుతో మార్ఫింగ్ పెట్టి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తు



న్నారు. వైసీపీ నేతల చీప్ ట్రిక్స్‌ను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నాపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేశా. వైసీపీ నేతలు చీప్‌గా వ్యవహరించడాన్ని ఆపాలి. పీపీ విధానంలో ప్రభుత్వం నిర్మిస్తుంటే... ప్రైవేటుపరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. తిరుమలలో దర్శనాల పేరిట వైసీపీ నేత రోజా అక్రమంగా దందాలన్నీ చర్చించేందుకు సిద్ధం. ఐదేళ్ల పాటు వైసీపీ నేత రోజా చేసిన అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం. ఈ సారైనా పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి రావాలి. వైసీపీ నేతలంతా కలసి పులివెందుల ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపా లి. పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తాం. ఏ అంశంపైనా సరే అసెంబ్లీలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. యూరియా, మెడికల్ కళాశాలలు, వివేకా గొడ్డలి వేటుపై చర్చించేందుకు మేము సిద్ధం. సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం. మళ్లీ అమరావతి రాజధాని అంటూ మోసం చేసేందుకు వైసీపీ వారు డ్రామా ఆడుతున్నారు. తిరుప తిలో పదేళ్లుగా విగ్రహం అక్కడే ఉందని తెలిసినా వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు' అంటూ మంత్రి సవిత ఫైర్ అయ్యారు.

# టీమిండియా సెలెక్టర్లుగా ఆర్పీసింగ్, ప్రజ్ఞాన్ ఓజా



టీమిండియా మాజీ ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ రుద్ర ప్రతాప్ సింగ్, ఎడమచేతి వాటం స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా సీనియర్ జాతీయ సెలక్షన్ కమిటీలో సభ్యులు ఎంపికైనట్లు సమాచారం. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ప్రస్తుత ప్యానెల్ ఎస్ శరత్ కుమార్, సుబ్రతో బెనర్జీ స్థానంలో వీరిని నియమించినట్లు తెలుస్తున్నది. బీసీసీఐ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం.. క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇద్దరి పేర్లను సూచించింది. బోర్డు ఎంజీఎం ఇద్దరి పేర్లను ఆమోదించనున్నది. ఈ ఇద్దరు కలిసి అజీత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీతో పని చేయనున్నారు. జూనియర్ సెలక్షన్ కమిటీకి చైర్మన్‌గా ఎస్ శరత్ ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఆర్పీసింగ్ కెరియర్..2007లో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించిన హీరోల్లో ఆర్పీసింగ్ ఒకడు. టెస్టుల్లోనూ భారత్ తరఫున అద్భుతంగా రాణించాడు. సెంట్రల్ జోన్ నుంచి వచ్చిన ఈ మాజీ ఆటగాడు ఉత్తర ప్రదేశ్ తరఫున ఎక్కువగా క్రికెట్ ఆడాడు. 2016-17లో రంజీ ట్రోఫీని గెలిచిన గుజరాత్ జట్టులో సభ్యుడు. ఈ సంవత్సరం ఆర్పీసింగ్‌కు 40 ఏళ్లు నిండనున్నాయి. ఆర్పీసింగ్ టీమిండియా తరఫున మొత్తం 82 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 124 వికెట్లు తీశాడు. ఇందులో 14 టెస్టులు, 58 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ మాజీ బౌలర్ సుబ్రతో బెనర్జీ స్థానంలో నిర్వర్తించనున్నాడు.ప్రజ్ఞాన్ ఓఝూ కెరీర్.హైదరాబాదీ మాజీ బౌలర్ ప్రజ్ఞాన్ ఓఝా సైతం సెలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించబోతున్నాడు. ఓఝూ టెస్ట్ స్పెషలిస్ట్. అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరఫున 144 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 113 వికెట్లు టెస్టుల్లో తీశాడు. 21 వన్డేల్లో, టీ20 పది వికెట్లు తీశాడు. విశేషం ఏంటంటే.. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో పదవి వికెట్లు కూల్చి వార్తల్లో నిలిచాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో ఎక్కువగా ఓఝూ హైదరాబాద్ తరఫున ఆడాడు. అలాగే, బెంగాల్, బిహార్ జట్ల తరఫున ఆడాడు. ఇక శరత్ స్థానంలో సెలెక్టర్‌గా పని చేయనున్నాడు.

# భారత్‌తో టెస్ట్ సిరీస్ 15 మందితో జట్టును ప్రకటించిన వెస్టిండిస్



వచ్చే నెలలో భారత్‌తో జరిగే రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్ కోసం 15 మంది సభ్యుల జట్టును వెస్టిండిస్ ప్రకటించింది. ఈ సిరీస్‌లో మాజీ కెప్టెన్ క్రెయిగ్ బ్రైత్‌వైట్‌కు అవకాశం లభించలేదు. టాగెనరైన్ చందర్‌పాల్, అలిక్ అథనాజ్‌లకు జట్టులో చోటు దక్కింది. అక్టోబర్ 2 నుంచి 6 వరకు అహ్మదాబాద్‌లో, అక్టోబర్ 10 నుంచి 14 వరకు న్యూఢిల్లీలో భారత్‌తో వెస్టిండిస్ టెస్టులు ఆడనున్నది.భారత్‌తో జరిగే ఈ రెండుటెస్టుల సిరీస్‌తో వెస్టిండిస్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌ను ప్రారంభిస్తుంది. వెస్టిండీస్‌కు రోస్టన్ చేజ్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. జోమెల్ వారికన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. సెలెక్టర్లు తొలిసారిగా టెస్ట్ జట్టులో 33 ఏళ్ల ఆల్ రౌండర్ ఖారీ పియరీకి అవకాశం కల్పించారు. చివరి భారత పర్యటన (2018)లో జట్టుకు నాయకత్వం వహించిన బ్రైత్‌వైట్ ఈ ఏడాది మార్చిలో కెప్టెన్సీకి రాజీనామా చేశారు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో బ్యాటింగ్‌లో పేలవ ప్రదర్శన తర్వాత అతనికి జట్టు నుంచి ఉద్వాసన పలికింది.టాప్ ఆర్డర్ బ్యాటింగ్‌ను బలోపేతం చేయడానికి చందర్‌పాల్, అథనాజ్‌లను జట్టులోకి తీసుకుంది. వెస్టిండీస్ ఛాంపియన్‌షిప్‌లో బలమైన ప్రదర్శన తర్వాత పియరీని రెండవ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా జట్టులోకి తీసుకున్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పియరీ 13.56 సగటుతో 41 వికెట్లు పడగొట్టాడని అని క్రికెట్ వెస్టిండీస్ తన వెబ్‌సైట్‌లో తెలిపిందివెస్టిండిస్ జట్టు ఇదే.రోస్టన్ చేజ్ (కెప్టెన్), జోమ్మెల్ వారికన్ (వైస్-కెప్టెన్), కెవెలాన్ ఆండర్సన్, అలిక్ అథనాజ్, జాన్ కాంప్‌బెల్, టాగెనరైన్ చందర్‌పాల్, జస్టిన్ గ్రీవ్స్, షై హోప్ (వికెట్ కీపర్), టెవిన్ ఇమ్లాచ్, అల్జారి జోసెఫ్, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఆండర్సన్ ఫిలిప్, ఖారీ పియరీ, జాడెన్ సీల్స్. ఇదిలా ఉండగా.. డారెన్ సామీ (హెడ్‌కోచ్), ఫ్లాయ్ రీఫర్ (బ్యాటింగ్ కోచ్), రవి రాంపాల్ (బౌలింగ్ కోచ్), ర్యాన్ గ్రిఫిత్ (ఫీల్డింగ్ కోచ్)తో కలిసి వెస్టిండిస్ జట్టు భారత్‌లో పర్యటించనున్నది.

# టీమ్ఇండియాకు కొత్త స్పాన్సర్ అపోలో




ఢిల్లీ: టీమ్ఇండియాకు కొత్త జెర్సీ స్పాన్సర్ వచ్చింది. ఆన్‌లైన్ ఫాంటసీ స్పోర్ట్స్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడంతో మూడేండ్ల ఒప్పందాన్ని మధ్యలోనే వదిలేసుకున్న 'డ్రీమ్ 11' స్థానాన్ని తాజాగా ప్రముఖ టైర్ల కంపెనీ 'అపోలో టైర్స్' భర్తీ చేయనుంది. రెండున్నరేండ్ల కాలానికి గాను అపోలో.. రూ. 579 కోట్లకు బిడ్ వేసి టీమ్ఇండియా జెర్సీ స్పాన్సర్‌షిప్ హక్కులను సొంతం చేసుకుంది. ఈ మేరకు బీసీసీఐ మంగళవారం అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించింది. కాగా అపోలోతో తాజా డీల్.. గత డ్రీమ్ 11 ఒప్పందం (రూ. 358 కోట్లు)తో పోల్చితే రూ. 213 కోట్లు ఎక్కువ కావడం గమనార్హం.ఈ ఒప్పందం రెండున్నరేండ్ల పాటు (2028 మార్చి) వరకు కొనసాగనుంది. ఇకనుంచి భారత పురుషుల, మహిళల క్రికెట్ జట్లు ఆడే మూడు ఫార్మాట్ల మ్యాచ్‌లలో క్రికెటర్ల జెర్సీలపై 'అపోలో టైర్స్' పేరు ఉండనుంది. రెండున్నరేండ్లలో ఆ సంస్థ భారత జట్టు ఆడే 121 ద్వైపాక్షిక, 21 ఐసీసీ మ్యాచ్‌లకు జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. స్వదేశంలో అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్‌తో జరుగబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ నుంచి అపోలో.. టీమ్ఇండియాతో ప్రయాణాన్ని ప్రారంభించనుంది.మూడు కంపెనీల పోటాపోటీ.డ్రీమ్ 11 నిష్క్రమణతో ఈనెల 2న బీసీసీఐ కొత్త స్పాన్సర్ కోసం టెండర్ల ప్రక్రియను ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా బిడ్డింగ్‌లో అపోలో.. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాన్వా (రూ. 544 కోట్లు), జేకే సిమెంట్స్ (రూ. 477 కోట్లు)తో తీవ్ర పోటీనెదుర్కున్నా చివరికి వారికంటే ఎక్కువ చెల్లించి స్పాన్సర్‌షిప్ హక్కులను సొంతం చేసుకుంది.మ్యాచ్‌కు నాలుగున్నర కోట్లు ఈ ఒప్పందం ప్రకారం టీమ్ఇండియా ఆడే ఒక్కో మ్యాచ్‌కు అపోలో రూ. 4.77 కోట్లు (డ్రీమ్ 11 రూ. 4 కోట్లు చెల్లించేది) బీసీసీఐకి చెల్లించనుంది. టెండర్ల ప్రక్రియ సందర్భంగా బీసీసీఐ ఒక్కో మ్యాచ్‌కు రూ. 3.5 కోట్లు (ద్వైపాక్షిక), రూ. 1.5 కోట్లు (ఐసీసీ) కనీస ధరను నిర్ణయించగా అంతకంటే ఆదాయాన్ని ఆర్జించనుండటం గమనార్హం.

# ఏసీసీకి సూర్యకుమార్ మాస్ వార్నింగ్



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అలాగే ఆసియా క్రికెట్ కౌన్సిల్ (%ూజజ%) మధ్య కొనసాగుతున్న వివాదం ఆసియా కప్‌ను తీవ్ర ఉద్రిక్తత స్థితిలోకి నెట్టివేసింది. టోర్నమెంట్ భవిష్యత్తుపై అనేక అంశాలు చర్చనీయాంశమయ్యాయి. ఆదివారం భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య "హ్యాండ్ షేక్" సంఘటనగా ప్రారంభమైన త్వరగా పూర్తి స్థాయి దౌత్య, రాజకీయ సంక్షోభంగా మారింది. దీంతో పాకిస్తాన్ టోర్నమెంట్ నుంచి వైదొలుగుతామంటూ బెదిరింపులకు దిగింది. ఈ క్రమంలో పీసీబీ కొన్ని షరతులను ఐసీసీ నెరవేర్చినప్పటికీ మీడియా వర్గాల ప్రకారం కొన్ని కొత్త సందేహాలు పుట్టుకొచ్చాయని తెలుస్తోంది.టోర్నమెంట్ లో కొన్ని అంశాలపై భారత్, పాకిస్తాన్ రెండూ ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు కొన్ని అభ్యర్థనలు చేశాయని విశ్వసనీయంగా తెలిసింది. ఆండీ పైక్రాఫ్ట్ తొలగింపునకు సంబంధించిన పీసీబీ అభ్యర్థన విషయానికొస్తే, పాకిస్తాన్ వర్సెస్ యూఏఈ మ్యాచ్‌కు రిచీ రిచర్డ్సన్‌ను ఇన్‌ఛార్జ్‌గా నియమించడానికి ఐసీసీ అంగీకరించింది. అయితే, తరువాతి దశల్లో పాకిస్తాన్ మ్యాచ్‌లలో పైక్రాఫ్ట్ అంపైరింగ్ చేయడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.అందువల్ల ప్రస్తుత పరిస్థితి ఇంకా పరిష్కారం కాలేదు. టోర్నమెంట్‌లో పాకిస్తాన్ భాగస్వామ్యం కొనసాగుతుందని నిర్ధారించే ప్రకటనను మొహ్సిన్ నఖ్వీ చేస్తారని భావిస్తున్నారు. అయితే నిర్ణయించు కోవచ్చు.మైదానంలో అకస్మాత్తుగా 'కరచాలనం చేయ కూడదని' తీసుకున్న నిర్ణయం నఖ్వీని కలత చెందేలా చేశాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒకవేళ ప్రోటోకాల్ ముందే నిర్ణయిస్తే ఆయన దానికి అంగీకరిస్తారు. అయితే, టోర్నమెంట్ మిగిలిన భాగంపై భయాలు ఉన్న ఏకైక దేశం పాకిస్తాన్ మాత్రమే కాదని తెలుస్తోంది.భారత జట్టు ఫైనల్లో విజయం సాధిస్తే, ఆసియా కప్ ట్రోఫీని ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ అయిన నఖ్వీ చేతుల మీదుగా భారత్ అందజేయడం తనకు ఇష్టం లేదని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందేశం కూడా అందజేసినట్లు తెలుస్తోంది.

# అమెరికన్ డాలర్ బలహీనం రూపాయికి బలం



అమెరికన్ డాలర్ తో పోలిస్తే ఇండియన్ రూపీ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారీగా లాభపడింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటం కూడా రూపాయికి కలిసొచ్చింది. దాంతో రూపాయి మారకం విలువ గత రెండు వారాల్లో తొలిసారి 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 0.23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది.క్రితం రోజు ట్రేడింగ్‌లో రూపాయి 0.7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసింది. ఈ రోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. కాగా రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. అమె రికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టిచూస్తే ఆ దేశం మాంద్యం ముంగిట ఉందని జాండీ చెప్పారు. దాంతో సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడు తున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.కాగా విశ్లేషకుల అంచనా ప్రకారం.. ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి బలపడితే.. 87.50 లేదా 87.20 స్థాయులకు కూడా చేరే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా.. బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

# ఏడాదికి కేవలం రూ.35 వేలు డిపాజిట్ చేస్తే చాలు



ప్రతి తల్లిదండ్రులు తమ కుమార్తె మంచి విద్యను, సురక్షితమైన భవిష్యత్తును పొందాలని కోరుకుంటారు. కానీ పెరుగుతున్న కళాశాల ఫీజులు, కోచింగ్ ఖర్చులు, వివాహ సన్నాహాల మధ్య ఈ కల కొన్నిసార్లు కష్టంగా అనిపిస్తుంది. ఈ ఆందోళనను పరిష్కరించడానికి ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన (%ూూ%)ను ప్రారంభించింది. ఈ పథకం ప్రత్యేకంగా కుమార్తెల కోసం రూపొందించారు. దీనిలో పెట్టుబడి పూర్తిగా సురక్షితంఇది కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్కీమ్ కాబట్టి ఇందులో ఎలాంటి రిస్క్ ఉండదు. మీ డబ్బుకు పూర్తి హామీ ఇస్తుంది కేంద్రం. ప్రస్తుతం ఈ పథకం 8% వార్షిక వడ్డీని అందిస్తోంది. ఇది ప్రతి సంవత్సరం చక్రవడ్డీ ద్వారా పెరుగుతుంది. ఖాతా 21 సంవత్సరాలు కొనసాగుతుంది. కానీ పెట్టుబడిదారుడు 15 సంవత్సరాలు మాత్రమే డబ్బును డిపాజిట్ చేయాలి. అతిపెద్ద ఉపశమనం ఏమిటంటే మెచ్యూరిటీపై అందుకున్న మొత్తం మొత్తం పన్ను రహితంగా ఉంటుంది.మీరు ప్రతి సంవత్సరం ఖాతాలో రూ. 35,000 జమ చేస్తారనుకుందాం. 15 సంవత్సరాలలో మీ మొత్తం డిపాజిట్ మొత్తం రూ. 5.25 లక్షలు అవుతుంది. దీనిపై మీకు దాదాపు రూ.10.91 లక్షల వడ్డీ లభిస్తుంది. అంటే ఖాతా 21 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పుడు మీ కుమార్తె కోసం దాదాపు రూ. 16.16 లక్షల నిధి సిద్ధంగా ఉంటుంది. ఇందులో మీ అసలు పెట్టుబడి రూ. 5.25 లక్షలు మాత్రమే. మిగిలిన మొత్తం వడ్డీ నుండి వస్తుంది. అయితే మీరు చేసే డిపాజిట్‌పై ఆధారపడి ఉంటుంది. మీరు ఎంత ఎక్కువ డిపాజిట్ చేస్తే అంత ఎక్కువ రాబడి అందుతుంది. కనిష్టంగా రూ.250, గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఒక ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్ చేయవచ్చు.ఇది ప్రభుత్వం నడుపుతుంది కాబట్టి ఇది పూర్తిగా సురక్షితం. దీనిలో ఇతర పథకాల కంటే ఎక్కువ వడ్డీ లభిస్తుంది. పెట్టుబడి, మెచ్యూరిటీ రెండూ పన్ను రహితమైనవి. మీ కూతుళ్ల కోసం దీర్ఘకాలిక నమ్మకమైన నిధిని ఏర్పాటు చేస్తారు. మీరు కూడా ప్రతి సంవత్సరం కేవలం రూ. 35,000 ఆదా చేస్తే 21 సంవత్సరాల తర్వాత మీ కూతురి కోసం రూ. 16 లక్షలకు పైగా నిధిని పొందవచ్చు.

# సెన్సెక్స్, నిఫ్టీ కొత్త రికార్డులుస్టాక్ మార్కెట్ చరిత్రలో మరో రికార్డ్



భారత స్టాక్ మార్కెట్ ఈరోజు మంచి జోష్‌లో ఉంది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ వరుసగా రెండో రోజు సరికొత్త రికార్డులకు చేరాయి. సెప్టెంబర్ 17న ఇండియా-యూఎస్ ట్రేడ్ టాక్స్ నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో ఇన్వెస్టర్లు మళ్లీ షేర్ల కొనుగోళ్లలో మునిగిపోయారు. ఈ ఉత్సాహంలో నిఫ్టీ మొదటిసారి జూలై 11 తర్వాత 25,300 మార్క్‌ని అధిగమించింది. ఇప్పుడు అందరి దృష్టి యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ రిజల్ట్‌పై ఉంది.ఈ రాత్రి వచ్చే ఫెడ్ నిర్ణయంలో 25 బేసిస్ పాయింట్ల రేట్ కట్ ఉంటుందని మార్కెట్ ఆశిస్తోంది. ఈ క్రమంలో ఉదయం 10.30 గంటల సమయంలో సెన్సెక్స్ 253.74 పాయింట్లు (0.31%) పెరిగి 82,634.43 స్థాయికి చేరుకోగా, నిఫ్టీ 83 25,322.10కి చేరింది. ప్రస్తుతం మార్కెట్ సెంటిమెంట్ పాజిటివ్ ధోరణిలో ఉంది. ఈ క్రమంలో 2,298 షేర్లు పాజిటివ్ ట్రెండులో ఉండగా, 759 షేర్లు కిందకి, 156 షేర్లు స్థిరంగా ఉన్నాయి.మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు కూడా ఈ జోష్‌లో భాగమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్‌లు 0.3% వరకు పెరిగాయి. ఇండియా అంటే వోలటిలిటీ గేజ్, కొంచెం పెరిగినా పెద్దగా భయపడాల్సిన పరిస్థితి లేదని నిపుణులు చెబుతున్నారు. ఆటో స్టాక్స్ మాత్రం ఈ ర్యాలీలో సూపర్‌స్టార్లలా మెరిశాయి. మునుపటి సెషన్స్‌లోనూ వీటి జోరు కొనసాగింది. ఇక ఐటీ స్టాక్స్ కూడా ఫెడ్ పాలసీకి ముందు మంచి ట్రాక్షన్ సంపాదించాయి. యూఎస్‌లో రేట్ కట్ సైకిల్ వస్తే, గ్లోబల్ గ్రోత్‌కి తోడ్పడుతుంది కాబట్టి భారత ఐటీ సర్వీసెస్ కంపెనీలు లాభపడతాయని అనలిస్ట్‌లు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్ ఇంకా పాజిటివ్‌గానే ఉందని, నిఫ్టీ 25,100, సెన్సెక్స్ 82,000 కంటే పైన ఉంటే ఈ జోష్ కొనసాగుతుందని కోటక్ సెక్యూరిటీస్‌లో ఈక్విటీ రీసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ అన్నారు. రాబోయే రోజుల్లో నిఫ్టీ 25,400, సెన్సెక్స్ 82,800 లేదా 25,500/83,100 స్థాయిలకు కూడా చేరొచ్చని అంచనా వేశారు. కానీ, ఒకవేళ 25,100/82,000 కంటే కిందకి జారితే, సెంటిమెంట్ నెగటివ్ అవుతుందన్నారు.

# పైపైకి బంగారం, వెండి ధరలు




బంగారం, వెండి కొనాలని చూస్తున్నవారికి మరోసారి షాక్. పసిడి ధరలు మళ్లీ పెరిగి, రికార్డు స్థాయికి చేరాయి . గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సెప్టెంబర్ 17న ఉదయం 6:15 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,11,194కి చేరింది. 22 క్యారెట్ 10 గ్రాములకు రేటు రూ.1,02,610కి చేరుకుంది. నిన్నటి ధరలతో పోల్చితే, ఇది స్వల్పంగా పెరిగింది. మరోవైపు, హైదరాబాద్, కేరళలో కిలో వెండి ధర రూ.1,44,100కి చేరింది. ఇది నిన్నటితో పోల్చితే రూ.100 పెరిగింది.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,11,194, 22 క్యారెట్‌కు రూ.1,02,610. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,11,194, 22 క్యారెట్‌కు రూ.1,02,610. ఢిల్లీలో 24 క్యారెట్ రేటు రూ.1,12,090, 22 క్యారెట్‌కు రూ.1,02, 760.చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,12,160, 22 క్యారెట్‌కు రూ.1,02,8 10. కోల్‌కతాలో 24 క్యారెట్ రూ.1,11,940, 22 క్యారెట్ రూ.1,02,610. బెంగళూరులో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,11,940, 22 క్యారెట్‌కు రూ.1,02,610. ఈ ధరలు స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల మీద ఆధారపడి స్వల్పంగా మారుతుంటాయి. వెండి రేట్లు ఇలా.. వెండి ధరలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, కేరళ, చెన్నైలో కిలో వెండి రూ.1,44,100కి చేరింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, పూణేలో రూ.1,34, 100గా ఉంది. కొనుగోలుదారులు ఇంకా పెరుగుతుందా? కొనేద్దామా వద్దా ? అని చర్చించుకుంటున్నారు. అయితే పండుగల వేళ డిమాండ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# కోర్టు జోడీ మళ్లీ కలిసింది



టాలీవుడ్‌లో 2025లో విడుదలై మంచి గుర్తింపు తెచ్చుకున్న హిట్ చిత్రం 'కోర్ట్.. స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ద్వారా పరిచయమైన యువ జంట శ్రీదేవి %-% రోషన్, మరోసారి కలిసి సిల్వర్ స్క్రీన్ మీద సందడి చేయడానికి సిద్ధమయ్యారు. తొలి సినిమాతోనే తమ నటనతో ఆకట్టుకున్న ఈ జంట, ఇప్పుడు రెండో సినిమాతో ప్రేక్షకులను మళ్లీ మంత్రముగ్ధులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ నిర్మిస్తున్నారు. "బ్యాండ్ మేళం" అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్ తాజాగా విడుదలైంది. ఇది ఎంతగానో ఆకట్టుకుంటు ంది. చేనుకాడ ఉందో జాబి మొగులాలి.. బాయికాడ ఉందో జాబిమొగులాల అనే పాటతో గ్లింప్స్ మొదలైంది. ఇక శ్రీదేవి కోసం రోషన్ రాజమ్మ అని పిలుస్తూ ఇల్లంతా వెతుకుతుంటాడు. మేడపై శ్రీదేవి పూల మొక్కల దగ్గర పూలు కోస్తుండగా, హర్ష.. రాజమ్మ రాజమ్మ అని పిలుస్తుండడంతో అలా పిలిస్తే గునపంతో గుద్దుతా అంటూ చాలా కోపంగా అంటుంది. ఇక హర్ష కొత్త ట్యూన్ రెడీ చేశా అని చెబుతాడు. యాదగిరి ఇక్కడ వాయిస్తే భువనగిరి వరకు వినిపిస్తుంది అని చెప్పడంతో గ్లింప్స్ ఎండ్ అవుతుంది. ఈ సినిమాకి చంద్రబోస్ సంగీతం అందిస్తున్నారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహిస్తున్నారు. మొదటి బీట్ మీ అందరికి అందిస్తున్నాం. ఇది మీ హృదయానికి దగ్గర అవతుంది. మాతో కలిసి దీనిని ఎంజాయ్ చేసే వేరకు వేచి ఉండలేను అంటూ గ్లింప్స్ షేర్ చేస్తూ క్యాప్షన్ ఇచ్చాడు హర్ష రోషన్. ఇక ఇదిలా ఉంటే కోర్ట్ మూవీతో టాలీవుడ్ కు పరిచయం అయిన యువ జంట శ్రీదేవి, రోషన్ తమ తొలి చిత్రంతోనే ఎంతగానో మెప్పించారు. 2025లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రానికి రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ఈ మూవీని వాల్ పోస్టర్ సినిమా ద్వారా నేచురల్ స్టార్ నాని సమర్పించారు. ఈ చిత్రంలో ప్రియదర్శి, సాయి కుమార్, శివాజీ, రోహిణి, హర్ష వర్ధన్, శుభలేఖ సుధాకర్ ముఖ్య పాత్రల్లో నటించారు. ముఖ్యంగా ఈ మూవీలో వెన్నెల, చందుల కెమిస్ట్రీ యూత్ ను ఆకట్టుకుంది. ఈ మూవీలోని 'తప్పులేదు ప్రేమలో' అనే సాంగ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ గా నిలిచింది.

# పీఎం మోదీపై మరో గ్రాండ్ బయోపిక్
## 'మా వందే'లో నాయకుడిగా ఉన్ని ముకుందన్





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితాన్ని ఆధారంగా చేసుకుని భారీ బహుభాషా బయోపిక్ రూపుదిద్దుకుంటోంది. అత్యాధునిక సాంకేతికత, అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కబోతున్న ఈ సినిమాకు 'మా వందే' అనే టైటిల్ ఖరారు చేశారు. ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించడం విశేషం. తెలుగు ప్రేక్షకులకు 'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'యశోద' సినిమాల ద్వారా పరిచయమైన మలయాళ హీరో ఉన్ని ముకుందన్, ఈ సినిమా ద్వారా మోదీ పాత్రను పోషించబోతున్నారు. బాల్యంలో చాయ్ అమ్ముకున్న చిన్నారి నుండి, దేశ ప్రధానిగా మారిన స్థాయిని ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై వీర్ రెడ్డి ఎం. నిర్మిస్తున్నారు. క్రాంతి కుమార్ సిహెచ్ దర్శకత్వం వహించనున్నారు. ఈ బయోపిక్‌లో మోదీ జీవితం కీలక మలుపులు, ప్రజలతో బంధం, కుటుంబ అనుబంధాలు , ముఖ్యంగా తల్లి హీరాబెన్ మోదీతో ఉన్న బంధం హృద్యంగా చూపించబోతున్నారు. చిత్రానికి సినిమాటోగ్రఫీ బాహుబలి ఫేమ్ కేవీస్ సెంథిల్ కుమార్ అందిస్తుండగా, కెజిఎఫ్, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఎడిటింగ్: నేషనల్ అవార్డ్ విన్నర్ శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: సాబు సిరిల్, యాక్షన్ కొరియోగ్రఫీ: కింగ్ సొలమన్‌ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లు గంగాధర్ ఎన్.ఎస్., వాణిశ్రీ బీ., లైన్ ప్రొడ్యూసర్ టీవీఎన్ రాజేష్, కో-డైరెక్టర్ నరసింహారావు ఎం. లాంటి అనుభవజ్ఞులు ఈ ప్రాజెక్ట్‌కి పని చేస్తున్నారు. ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు ఇంగ్లీష్ భాషలోనూ విడుదల కానుంది. అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకొని నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఒక స్ఫూర్తిదాయకమైన జీవనగాథగా నిలవనుంది. 2019లో వివేక్ ఒబెరాయ్ ప్రధాన పాత్రలో వచ్చినబయోపిక్ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపకపోయినా, ఇప్పుడు 'మా వందే' మరింత వాస్తవికత, భావోద్వేగం, దృఢత్వంతో రూపొందనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఉన్ని ముకుందన్ మోదీ పాత్రలో నటిస్తుండటంతో, ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగా ఉన్నాయి.

# గ్లామర్ షోకు ఓకే అంటున్న ఆ హీరోయిన్లు



ఎలా ఉండేవాళ్లు ఎలా అయిపోయార్రా.. అయినా ఇండస్ట్రీ గాలి అలా ఉంటుందేమో.. ఎలాంటి హీరోయిన్ మారిపోతుంటారంతే.. కొందరు బ్యూటీస్‌ని చూసి ఫ్యాన్స్ ఫీలింగ్ ఇదే. నిన్నమొన్నటి వరకు గ్లామర్ షోకు కిలోమీటర్ దూరంలో ఉన్న వాళ్లే.. అటు అడుగేస్తున్నారిప్పుడు. మన కళ్లే మనల్ని మోసం చేసేలా రెచ్చిపోతున్నారు. ఇంతకీ ఎవరా హీరోయిన్స్. ఒకప్పుడు మనం చూసిన కీర్తి సురేష్ ఇప్పుడు కనబడట్లేదు.. ఈమె వేరు.. మరీ ముఖ్యంగా పెళ్లి తర్వాత కీర్తి మారిన తీరు అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. గ్లామర్ షోలో %ఫ్రాష్ట్రణ% పూర్తి చేసింది. బేబీ జాన్ నుంచి నాన్ స్టాప్ గ్లామర్ షోతో నిద్ర లేకుండా చేస్తున్నారు కీర్తి. తాజాగా ఓ ఇంటర్నేషనల్ మ్యాగజైన్ కవర్ పేజీపై కీర్తి పోజులు మామూలుగా లేవు. చూస్తున్నారుగా కీర్తి సురేష్ 2.0ను..! సినిమాల కంటే బయటే ఎక్కువగా గ్లామర్ షో చేస్తున్నారు కీర్తి. మరోవైపు అనుపమ పరమేశ్వరన్ అటు సినిమాలు.. ఇటు సోషల్ మీడియా రెండింట్లోనూ రెచ్చిపోతున్నారు. టిల్లు స్క్వేర్‌తో ఈ బ్యూటీ ఇమేజ్ అంతా మారిపోయింది. మొదట్లో పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమ.. ఇప్పుడు గ్లామర్ క్వీన్ అయిపోయారు. తెలుగమ్మాయి రితూ వర్మ కూడా మొదట్లో పద్ధతిగా ఉన్నారు. కానీ రాను రాను ఈమె కూడా మారిపోయారు. ఆఫర్స్ కోసం అప్పుడప్పుడూ గ్లామర్ షోలో హద్దులు దాటేస్తున్నారు. సోషల్ మీడియాలో హాట్ ఫోటోషూట్స్ అప్‌లోడ్ చేస్తున్నారు. పక్కంటి అమ్మాయి పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న రుక్మిణి వసంత్ సైతం బయట బాగానే గ్లామర్ డోస్ పెంచేస్తున్నారు.

# కింగ్ నాగార్జున 100వ సినిమా గ్రాండ్ లాంచ్ ప్లాన్.




అక్కినేని నాగార్జున కెరీర్‌లో 100వ చిత్రం తమిళ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో ఖరారు అయిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ఒక్క సినిమా చేసిన కార్తీక్ తన ప్రతిభను నిరూపించుకోవడంతో ఈ నమ్మకంతోనే నాగ్ ఛాన్స్ ఇచ్చారు. గత కొన్ని నెలలుగా స్టోరీ డిస్కషన్స్ కొనసాగగా, నాగ్ 'ఓకే' చెప్పడంతో ఫైనల్‌గా ప్రాజెక్ట్ లాక్ అయ్యింది. యాక్షన్ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్ మిళితం అయిన ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపుదిద్దుకోనుందని సమాచారం. వందో సినిమా కావడంతో ఎలాంటి రిస్క్ లేకుండా సేఫ్ జోన్‌లోనే బలమైన కథను ఎంచుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను నాగార్జున తన సొంత బ్యానర్‌లోనే నిర్మిస్తున్నారు. మూవీకి 100 నాటౌట్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. నాగ్ ప్రతి సారి ప్రయోగాలు చేసి వెనకడుగు వేసినప్పుడు, ఫ్యామిలీ-యాక్షన్ జానర్ సినిమాలే ఆయన కెరీర్‌ను మళ్లీ పట్టాలెక్కించాయి. అందుకే ఈసారి కూడా పూర్తి కాన్ఫిడెన్స్‌తో ముందుకు వెళ్తున్నారు. ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ జరిగినప్పటి నుండి అభిమానులు లాంచ్ ఎప్పుడు అనేది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను దసరా పండుగ సందర్భంగా లాంచ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ముహూర్తం కూడా ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక క్షణాన్ని మరింత గ్రాండ్‌గా మార్చేందుకు నాగ్.. మెగాస్టార్‌కి ప్రత్యేక ఆహ్వానం అందజేయాలని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి అతిథిగా హాజరై క్లాప్ కొట్టే అవకాశం ఉంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. నిజంగా వీరిద్దరూ హాజరయితే ఈ లాంచ్ వేడుక టాలీవుడ్‌లోనే కాకుండా మొత్తం సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారుతుంది. చిరంజీవి నాగార్జునకు మంచి స్నేహితుడు, అలానే ఎన్టీఆర్‌ను తన పెద్ద కొడుకులా చూసుకుంటారు నాగ్. వీరిద్దరు లాంచింగ్ వేడుకకి రావడంలో పెద్ద ఆశ్చర్యమేమి లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వందో సినిమా లాంచ్ వేడుకకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. అభిమానులు మాత్రం ఈ వేడుకను ఎపిక్ లెవెల్‌లో చూసేందుకు సిద్ధమవుతున్నారు

# ఇదే ప్రశ్న మహేశ్ బాబును అడిగే ధైర్యం ఉందా



మోహన్ బాబు కూతురిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది మంచు లక్ష్మి. నటిగా, విలన్ గా, నిర్మాతగా, సింగర్ గా, యాంకర్ గా ఇండస్ట్రీలో మల్టా ట్యాలెంటెడ్ వుమన్ గా పేరు తెచ్చుకుంది. ఈ మధ్యన సినిమాలు తగ్గించేసిన ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు తన వంతు క ృషి చేస్తోంది. ఇదిలా ఉంటే చాలా రోజుల తర్వాత మళ్లీ వెండితెరపై కనిపించనుంది మంచు వారమ్మాయి. 'దక్ష: ఏ డెడ్లీ కాన్స్పిరసీ' అనే చిత్రంలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషిస్తోంది. మోహన్ బాబు కూడా ఓ ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 19న విడుదల కానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో చురుగ్గా పాల్గొంటొంది మంచు లక్ష్మి. ఇందులో భాగంగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తోంది. అయితే ఓ ఇంటర్వ్యూలో తన డ్రెస్సింగ్ సెన్స్ పై జర్నలిస్టు అడిగిన ప్రశ్నపై మంచు లక్ష్మి తీవ్రంగా మండి పడింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. ఈ ఇంటర్వ్యూలో జర్నలిస్ట్ తో 'ముంబైకి వెళ్లిన తర్వాత లక్ష్మీ డ్రెస్సింగ్ ఏదోలా మారిపోయింది. 50 ఏళ్లకు చేరువవుతున్న ఓ మహిళ, 12 ఏళ్ల కూతురు ఉంది.. ఇలాంటి డ్రెస్సులు వేస్తుందని అనుకుంటారు కదా' అడిగాడు. దీనికి మంచు వారమ్మాయి స్పందిస్తూ.. 'నేను హైదరాబాద్‌కి తిరిగి రావడానికి ముందు అమెరికాలో కూడా ఉన్నాను. నాకు నచ్చినట్లు డ్రెస్ చేసుకుంటే నాకు కాన్ఫిడేన్స్ వస్తుంది. మీరు ఒక మగవాడిని ఇదే ప్రశ్న అడుగుతారా? మీకు అంత ధైర్యం ఉందా? మహేష్ బాబును కూడా 'మీకు ఇప్పుడు 50 ఏళ్ళు వచ్చాయి, ఎందుకు షర్ట్ లేకుండా తిరుగుతున్నారు?' అని అడుగుతారా? మరి ఒక మహిళను ఇదే విషయం ఎలా అడుగుతారు? మీరు ఈ రోజు నన్ను అడిగిన దాని నుంచి విని ఆడియెన్స్ నేర్చుకుంటారు. ఒక జర్నలిస్టుగా మీరు మరింత బాధ్యతగా ఉండండి' అని క్లాస్ పీకింది మంచు వారమ్మాయి.

# మరోసారి హాలీవుడ్ నటుడితో విజయ్ దేవరకొండ



కింగ్ డమ్' సినిమా నిరాశ పరచడంతో రౌడీ హీరో విజయ్ దేవరకొండకు అర్జెంటుగా హిట్టు అవసరం వచ్చి పడింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ మూవీ ఫలితం మొదట్లో బాగానే అనిపించినా థియేట్రికల్ రన్ ముగిసే సరికి నిరాశజనక ఫలితమే ఇచ్చింది. దీంతో తదుపరి మూవీ పైనే తన ఆశలన్నీ పెట్టుకున్నాడు విజయ్ దేవరకొండ. ఈ క్రమంలో రాహుల్ బ్యానర్‌పై ఓ సెన్సేషనల్ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లో బిజీ అయిపోయాడు. విజయ్ కి జోడిగా రశ్మిక జతకడుతుంది. మరో ట్విస్ట్ ఏంటంటే... హాలీవుడ్ స్టార్ ఈ చిత్రంలో విలన్‌గా ఎంట్రీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది. 'ది మమ్మీ' సిరీస్‌తో ఇండియన్ ఆడియెన్స్‌కి బాగా సుపరిచితమైన ఆర్నాల్డ్ వోస్లూ తొలిసారి టాలీవుడ్‌లో అడుగు పెట్టబోతున్నాడు. ఇక ఈ సినిమా గురించి ఇన్‌సైడ్ టాక్ ఏంటంటే.. విజయ్ దేవరకొండ ఈ సారి ఓ డైనమిక్ రోల్‌లో కనిపింబోతున్నాడు. రాహుల్ సంకృత్యాన్ మార్క్ స్టోరీ టెల్లింగ్‌తో పాటు, ఆర్నాల్డ్ లాంటి హాలీవుడ్ హెవీ వెయిట్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ మూవీకి గ్లోబల్ అప్పీల్ తెచ్చిపెడుతోంది. రశ్మిక కూడా తనదైన స్టైల్‌తో సినిమాకి గ్లామర్ జోడిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ కాంబో గురించి సోషల్ మీడియాలో ఇప్పటికే హైప్ మొదలైంది. విజయ్ ఫ్యాన్స్ ఈ సినిమా ఖచ్చితంగా గ్లోబల్ మార్కెట్ ను షేక్ చేస్తుందని కాలర్ ఎగరేస్తున్నారు. మరోవైపు ఈ సినిమా ఇండియన్ సినిమా స్కేల్‌ని మరో లెవెల్‌కి తీసుకెళ్లబోతోందని టాలీవుడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. సో, ఈ భారీ ప్రాజెక్ట్ ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి మరి

# ఇళయరాజా పిటిషన్ వివాదం అజిత్ కుమార్
## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా నెట్‌ఫ్లిక్స్ నుంచి ఔట్




అగ్రనటుడు అజిత్ కుమార్ నటించిన సినిమా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తాజాగా నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించబడింది. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కోర్టులో వేసిన కాపీరైట్ కేసు నేపథ్యంలో, మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో అజిత్ కుమార్ ప్రధాన పాత్ర పోషించాడు. ఏప్రిల్ 2025న థియేటర్స్‌లో విడుదలైన ఈ చిత్రం మే 8, 2025 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అవుతుంది. అయితే సినిమాలోని కొన్ని పాటలు తన అనుమతి లేకుండా వాడినట్టు ఇళయరాజా కోర్టులో ఆరోపించారు. పలు సినిమాలకు స్వరాలు అందించిన ఇళయరాజా తన సంగీతాన్ని వాణిజ్య ప్రయోజనాల కోసం పేర్కొన్నారు. అంతేకాకుండా, పాటలను తొలగించడంతో పాటు తగిన పరిహారం చెల్లించాలంటూ న్యాయపరంగా డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని విచారించిన మద్రాసు హైకోర్టు, 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రంలోని సంబంధిత పాటలను ప్రదర్శించరాదని, తాత్కాలికంగా స్ట్రీమింగ్ నిలిపివేయాలని ఆదేశించింది. దీంతో నెట్‌ఫ్లిక్స్ తక్షణమే స్పందించి సినిమాను తన ప్లాట్‌ఫామ్ నుంచి తొలగించింది. దీనిపై అధికారిక ప్రకటనలో "కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ చర్య తీసుకున్నాం" అని స్పష్టం చేసింది.

# 'మసూద' హీరో కొత్త మూవీ.. నవ్వులు పూయించేలా ట్రైలర్




సిన్, మసూద, పరేషాన్ వంటి ప్రయోగాత్మక చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన టాలీవుడ్ యువ నటుడు తెలంగాణ పోరడు తిరువీర్ మరో కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో టీనా శ్రావ్య కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాకు రాహుల్ శ్రీనివాసన్ కథను అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తుండగా.. 7ఎమ్ ప్రోడక్షన్ బ్యానర్‌పై సందీప్ అగారం, అస్మిత రెడ్డి బాసాని, కల్పాన రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే.. ప్రస్తుతం నడుస్తున్న ప్రీ వెడ్డింగ్ షూట్ ఆధారంగా ఈ సినిమా రాబోతుందని తెలుస్తుంది. తిరువీర్ ఇందులో ఫోటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడు. నవ్వులు పూయించేలా ఉన్న ఈ టీజర్‌ను మీరు చూసేయండి

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794